# ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు ..... 21-1-71

ఈరోజు బాప్‌దాదా ప్రతీ ఒక్కరి మస్తకంలో ఏమి చూస్తున్నారు? పిల్లలని చూసినప్పుడు తండ్రికి ఇదే శుభ భావన ఉంటుంది - ప్రతీ ఒక్క బిడ్డ ఉన్నతోన్నత భాగ్యం తయారుచేసుకోవాలని. వర్తమాన సమయంలో వరదాత రూపంలో వరదానం ఇచ్చేటందుకు తండ్రి వచ్చినా కానీ ప్రతీ ఒక్క ఆత్మ యోగాన్ని అనుసరించి, శక్తిననుసరించి వరదాత నుండి వరదానాలు పొందుతూ ఉంది. ఈ సమయానికి ఉన్న విశేష వరదానం - సర్వాత్మలకు వరదానాలను ప్రాప్తింపచేయటం. ఇప్పుడు లేకున్నా మరెప్పుడూ లేదు. ఈరోజు ఈ ఆత్మలు (రాజ్యపాల్ దంపతులకు) కూడా వరదానం ప్రాప్తింప చేసుకునే శుభ రోజు. కల్పమంతటిలో కొద్దిమంది పదమాపద భాగ్యశాలి ఆత్మలకు మాత్రమే ఈ మిలనం యొక్క భాగ్యం లభిస్తుంది. సంప్రదింపుల్లోకి వచ్చారు తర్వాత సంబంధంలోకి రావాలి. ఎందుకంటే సంబంధం ద్వారానే శ్రేష్ఠ ప్రాప్తి లభిస్తుంది. రెండు మాటలను సదా గుర్తుంచుకోవాలి - 1. స్వయం 2. సమయం. ఈ రెండు గుర్తు పెట్టుకుంటే ఈ జీవితంలో అనేక జన్మలకు శ్రేష్ఠ ప్రాలబ్దాన్ని పొందగలరు. రాజ్యపాల్ దంపతులతో సంభాషణ - మీ అసలైన ఇంటికి వచ్చారు - ఇలా అనుభవం చేసుకుంటున్నారా? మీ ఇంటికి ఎంత త్వరగా రావాలో తెలుసా? విధులు పూర్తవగానే మన ఇల్లు గుర్తు వస్తుంది. అదేవిధంగా మీ శరీర నిర్వహణార్ధం చేసే విధులు అయిపోగానే మీ ఇల్లు గుర్తు రావాలి. సంబంధాన్ని పెంచుకోవాలి. ఒక సంబంధాన్ని పెంచుకోవటం ద్వారా అనగా ఈ సంబంధం యొక్క ఆవశ్యకతను గుర్తించటం ద్వారా అనేక రకాల ఆవశ్యకతలు పూర్తయిపోతాయి. అన్ని అవసరాలను పూర్తి చేసుకునేటందుకు ఒక అవసరాన్ని అర్ధం చేసుకోవాలి. శరీర నిర్వహణ కొరకు అనేక సాధనాలు అవసరం అని భావిస్తారు కదా అదేవిధంగా ఆత్మ ఉన్నతి కొరకు ఒక సాధనం అవసరం. సదా స్వయాన్ని అకాలమూర్తిగా భావించి నడిస్తే అకాలమృత్యువుల నుండి, అకాలంగా సంభవించు సర్వ సమస్యల నుండి రక్షింపబడతారు. మానసిక చింతలు, మానసిక పరిస్థితులను తొలగించుకునేటందుకు ఒకే సాధనాన్ని గుర్తు ఉంచుకోండి - కేవలం మీ యొక్క ఈ పాత శరీర అభిమానాన్ని తొలగించుకోవాలి. ఈ దేహాభిమానాన్ని తొలగించుకోవటం ద్వారా సర్వ పరిస్థితులు తొలగిపోతాయి. ఇప్పుడు ఇక అడగవలసినది ఏమీ లేదు. కేవలం సంబంధంలోకి వస్తూ ఉండండి. అందరినీ కలుసుకునేటందుకు మరలా వస్తాను. ఇప్పుడు అందరి నుండి శెలవు.